జీసీసీల్లో జీతాలు అదుర్స్

ఐటీ సంస్థల కంటే 20 శాతం వరకు ఎక్కువ

ప్రారంభ, మధ్యశ్రేణి ఉద్యోగులకు అధిక డిమాండ్

టీమ్‌లీజ్ డిజిటల్ తాజా నివేదికలో వెల్లడి

వచ్చే 5-6 ఏండ్లలో కొత్తగా మరో 800 జీసీసీలు

ముంబై, ఆగస్టు 27: దేశంలో ఉద్యోగార్థుల తొలి ప్రాధాన్యం ఐటీ కొలువులే. లక్షల్లో జీతాలొస్తాయి మరి. అయితే ఈ ట్రెండ్ మారుతోందిప్పుడు. అవును.. గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ)లో ఐటీ సంస్థల కంటే 20 శాతం వరకు ఎక్కువ వేతనాలుంటున్నాయి. ప్రారంభ, మధ్యశ్రేణి ఉద్యోగులకైతే డిమాండ్ అధికంగా ఉండటం గమనార్హం. మంగళవారం టీమ్‌లీజ్ డిజిటల్ విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశంలో ప్రస్తుతం 1,600లకుపైగా జీసీసీలున్నాయి. వీటిలో 16.6 కోట్లకుపైగా ప్రొఫెషనల్స్ పనిచేస్తున్నారు. ఇక ఆకర్షణీయమైన జీతభత్యాలు వస్తుండటంతో ఇప్పుడు జాబ్ మార్కెట్‌లో జీసీసీలే హాట్ ఫేవరేట్‌గా ఉంటున్నాయి. ప్రతిభావంతులను ఒడిసి పట్టుకోవడానికి ఐటీ కంపెనీలతో పోల్చితే సగటున 12-20 శాతం ఎక్కువగా జీసీసీలు సాలరీలను ఆఫర్ చేస్తున్నట్టు టీమ్‌లీజ్ డిజిటల్ సీఈవో నీతి శర్మ తెలిపారు. ఫ్రెషర్స్‌కూ బంపర్ ప్యాకేజీలు దక్కుతున్నట్టు చెప్తున్నారు.

కొత్త జీసీసీలతో జోష్

గత కొన్నేండ్ల నుంచి దేశంలో జీసీసీలు పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వచ్చే 5-6 ఏండ్లలో 800 కొత్త జీసీసీలు రాబోతున్నాయని తెలుస్తున్నది. దీంతో ఉద్యోగులకు మరింత డిమాండ్ ఏర్పడనుందంటున్నారు జాబ్ మార్కెట్ విశ్లేషకులు. గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా భారత్ మారిందని, ఇక్కడి అనుకూలతలు, పరిమితంగా ఉండే ఖర్చులు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, వ్యాపారావకాశాలు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బహళజాతి సంస్థలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఐటీ, ఫైనాన్స్, రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ రంగాల్లో ఉన్నవారికి ప్రాధాన్యత ఏర్పడుతున్నదని వివరిస్తున్నారు.

మహిళలకూ పెద్దపీట

జీసీసీల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఇప్పటికే మహిళల వాటా 25 శాతంగా ఉన్నది. 2027కల్లా ఇది 35 శాతానికి పెరుగవచ్చని అంచనా. ఇక జీసీసీల్లో ఫైటార్స్, ఏడబ్ల్యూఎస్, డెవోప్స్, ఎన్ఎల్‌పీ, కుబేర్‌నెట్స్, హైపర్‌లెడ్జర్ ఫ్యాబ్రిక్, బ్లాక్‌చైన్, టాబ్లూ, ఎస్క్యూఎల్, సర్వీస్‌నౌ టెక్నాలజీల్లో ప్రవేశమున్నవారికి అవకాశాలు ఎక్కువగా వస్తున్నాయని 'డిజిటల్ స్కిల్స్ అండ్ సాలరీ ప్రైమర్ ఫర్ 2024-25' పేరిట విడుదలైన రిపోర్టులో టీమ్‌లీజ్ డిజిటల్ పేర్కొన్నది. జీసీసీలు, ఐటీ సేవలు, ఐటీయేతర రంగాల్లో ట్రెండ్ ఆధారంగా ఈ నివేదిక తయారైంది. రకరకాల కొలువులపై విశ్లేషణలు చేసినట్టు టీమ్‌లీజ్ ఈ సందర్భంగా తెలియజేసింది.

ద్వితీయ శ్రేణి నగరాల్లో..

కోల్‌కతా, అహ్మదాబాద్, వడోదర వంటి ద్వితీయ శ్రేణి నగరాల్లో విస్తరణపై జీసీసీలు ఆసక్తి కనబరుస్తున్నట్టు తాజా నివేదికలో తేలింది. ఇప్పటిదాకా హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, చెన్నై వంటి ప్రథమ శ్రేణి నగరాల్లో ఏర్పాటుపైనే జీసీసీ నిర్వాహకులు దృష్టి సారించిన సంగతి విదితమే. దీంతో ఈ పరిణామం దేశీయంగా టెక్ అవకాశాల్లో చోటుచేసుకుంటున్న భౌగోళిక వైరుధ్యానికి అద్దం పడుతున్నట్టు టీమ్‌లీజ్ అభిప్రాయపడింది. ఇదిలావుంటే 10 ఏండ్లలోపు అనుభవం ఉన్నవారికి జీసీసీల్లో ఎక్కువ అవకాశాలు వస్తున్నట్టు స్పష్టమైంది. ఇక వచ్చే ఐదేండ్లలో ఐటీ ఉత్పత్తులు, సేవా రంగాల్లో 25-30 శాతం మేర పెట్టుబడులు పెరిగేందుకు వీలుందని కూడా తాజా రిపోర్టు వెల్లడించింది. 2026కల్లా దేశ జీడీపీలో ఈ రెండు రంగాల వాటా 8 శాతంగా ఉండొచ్చని అంటున్నారు. క్లౌడ్ సొల్యూషన్స్ రాకతో 1.4 కోట్ల ఉద్యోగాలు అందుబాటులోకి రావచ్చన్న అంచనాలూ వినిపిస్తున్నాయి.

భారత్ బయోటెక్ నుంచి కలరా ఓరల్ వ్యాక్సిన్

హైదరాబాద్, ఆగస్టు 27: రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్..నోటి ద్వారా తీసుకునే కలరా వ్యాక్సిన్ 'హిల్‌కాల్'ను అందుబాటులోకి తీసుకొచ్చింది. వెల్కమ్ ట్రస్ట్, హిలమెన్ ల్యాబోరేటరీస్ నుంచి లైసెన్స్ పొందిన భారత్ బయోటెక్ ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. ఈ హిల్‌కాల్ వ్యాక్సిన్లను తయారు చేయడానికి హైదరాబాద్‌తో పాటు భువనేశ్వర్‌లో ప్రత్యేక ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు, వీటి ద్వారా ప్రతియేటా 20 కోట్ల డోస్‌లను ఉత్పత్తి చేయబోతున్నట్లు భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా తెలిపారు. అంతర్జాతీయంగా ఓరల్ కలరా వ్యాక్సిన్‌కు 10 కోట్ల డోస్‌ల డిమాండ్ ఉన్నదని, ఉత్పత్తి మాత్రం ఈ స్థాయిలో లేకపోవడంతో కొరత అత్యధికంగా ఉన్నది. మూడు దఫాలుగా పరిశోధనలు, క్లినికల్ ట్రయల్స్ నిర్వహించిన తర్వాతనే ఈ వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఈ ప్లాంట్లో ఉత్పత్తి చేయడానికి డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా అనుమతినిచ్చినట్లు చెప్పారు. సింగిల్ డోస్ కలిగిన ఈ ఓరల్ వ్యాక్సిన్ 14 రోజుల్లో రెండు సార్లు తీసుకోవాల్సి ఉంటుంది. 2023 నుంచి ఈ ఏడాది మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా 31 దేశాల్లో 8,24,479 కలరా కేసులు నమోదు కాగా, 5,900 మంది మరణించినట్లు తెలిపారు.

యూపీఎస్ ఓ కొత్త పథకం

ఎన్‌పీఎస్‌ను వెనక్కి తీసుకోబోం: నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, ఆగస్టు 27: యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపీఎస్) అనేది ఓ కొత్త పథకమని, చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు దీని పట్ల సంతృప్తికరంగా ఉన్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అయినప్పటికీ ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తున్నదని ఆరోపించారు. ప్రస్తుతమున్న నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్‌పీఎస్)ను వెనక్కి తీసుకోవట్లేదని, పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్), ఎన్‌పీఎస్‌లకు భిన్నంగా యూపీఎస్‌ను తెచ్చామని మంగళవారం ఇక్కడ మంత్రి తెలియజేశారు. ఎన్‌పీఎస్ కంటే యూపీఎస్ ఎంతో బాగుంటుందని, ప్రభుత్వంపైనా దీనివల్ల భారం పడబోదన్నారు. ఈ క్రమంలోనే యూపీఎస్‌ను చాలామంది ఎంచుకుంటారన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. కాగా, ప్రస్తుతం ఎన్‌పీఎస్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్మెంట్ అయినవారికే యూపీఎస్‌ను ఎంచుకునే వీలుంటుంది. ఇందులో చివరి 12 నెలలు పొందిన జీతంలోని బేసిక్ పే సగటులో 50 శాతాన్ని నెలనెలా పెన్షన్‌గా తీసుకోవచ్చు. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి యూపీఎస్ అమల్లోకి రానున్నది.

సీనియర్ సిటిజన్లకు యూబీ అధిక వడ్డీ

ముంబై, ఆగస్టు 27: డిపాజిట్లను ఆకట్టుకోవడానికి యూనియన్ బ్యాంక్ ప్రయత్నాలను వేగవంతం చేసింది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నట్లు ప్రకటించింది. రూ. 5 కోట్ల లోపు టర్మ్ డిపాజిట్ స్కీంలో భాగంగా సీనియర్, సూపర్ సీనియర్ సిటిజన్లకు అర శాతం, 75 బేసిస్ పాయింట్లు అధికంగా వడ్డీని చెల్లించనున్నట్లు ప్రకటించింది. సహజంగా బ్యాంక్ డిపాజిట్లపై ఇచ్చే వడ్డీ కంటే ఇది అదనమని పేర్కొంది.

ధర 77 వేలు

జూపిటర్ 110 సీసీ స్కూటర్

హైదరాబాద్, ఆగస్టు 27: టీవీఎస్ మరో మాడల్‌ను రాష్ట్ర మార్కెట్లోకి విడుదల చేసింది. 110 సీసీ సామర్థ్యంతో రూపొందించిన జూపిటర్ సరికొత్త వెర్షన్ ధర రూ.77 వేలు ప్రారంభ ధరగా నిర్ణయించింది. ఈ ధరలు హైదరాబాద్ షోరూంనకు సంబంధించినవి. రాష్ట్రంలో స్కూటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ నయా స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనిరుధా హల్దార్ తెలిపారు. స్మార్ట్ కనెక్టివిటీలో భాగంగా బ్లూటూత్‌తో కాల్, ఎస్ఎంఎస్, నావిగేషన్, వాయిస్ అసిస్ట్ చేసుకోవచ్చును. 4 స్ట్రోక్ 113.3 సీసీ ఇంజిన్, సింగిల్ సిలిండర్, యూఎస్‌బీ మొబైల్ చార్జర్ వంటి ఫీచర్స్ ఉన్నాయి.

పీపీపీ విధానంలో ఏఐ సిటీ నిర్మాణం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్ సిటీ బ్యూరో, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): ఫోర్త్ సిటీలో నిర్మించ తలపెట్టిన ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) సిటీని ఐటీ కంపెనీల భాగస్వామ్యంతో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో నిర్మించనున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. హైసియా మంగళవారం నిర్వహించిన ఏఐ గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశీయ ఐటీ ఎగుమతుల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణను మొదటి స్థానంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, కొత్త టెక్నాలజీలకు అధిక ప్రాధాన్యమిస్తూ యువతలో నైపుణ్యాన్ని పెంపొందిస్తామని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో ఏఐ టెక్నాలజీ శరవేగంగా విస్తరిస్తున్నదని, దీన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఏఐ టెక్నాలజీకి పెద్దపీట వేస్తున్నదని, అందులో భాగంగానే ఫోర్త్ సిటీలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని 200 నిర్మించనున్నామని వివరించారు. సెప్టెంబర్ 5-6 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌లో 2 వేల మందికిపైగా ఏఐ నిపుణులు పాల్గొంటారని, తెలంగాణకు గర్వకారణంగా నిలిచేలా ఈ సదస్సును నిర్వహించనున్నామని శ్రీధర్‌బాబు చెప్పారు. మరోవైపు, 10 వేల మందికి ఏఐలో శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్టు హైసియా అధ్యక్షుడు ఎన్ ప్రశాంత్ వెల్లడించారు.

గుజరాత్ నుంచి తెలంగాణకు సౌర విద్యుత్తు

హైదరాబాద్, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): గుజరాత్ నుంచి తెలంగాణకు 200 మెగావాట్ల సౌర విద్యుత్తును అందించేలా నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ సంస్థ అంగీకరించింది. కచ్ జిల్లా బిబర్‌లో ఎన్ఎల్‌సీ సంస్థ 510 మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రాన్ని రూ.1,214 కోట్లతో నిర్మిస్తున్నది. 2025 జూన్ నుంచి ఈ ప్రాజెక్టు ద్వారా విద్యుదుత్పత్తి ప్రారంభమ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సోలార్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు గంటకు రూ.2.57/కిలోవాట్ చొప్పున విద్యుత్తు అందుబాటులోకి వస్తుంది. వచ్చే 25 ఏండ్లలో రూ.2 వేల కోట్లు రాష్ట్ర ట్రాన్స్‌కోకు ఆదా అవుతుందని అంచనా. ఈ సోలార్ ప్యానెళ్లతోపాటు పరికరాలను తెలంగాణ నుంచే కొంటారు.

చెట్టుకు దళిత బాలికల మృతదేహాలు

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని ఫతేగఢ్ శివారులో ఇద్దరు దళిత బాలికల మృతదేహాలు చెట్టుకు వేలాడుతూ కనిపించాయి. 15 ఏండ్లు, 18 ఏండ్లు వయసుగల వీరిద్దరూ ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. పోలీసు సూపరింటెండెంట్ అలోక్ ప్రియదర్శి మాట్లాడుతూ, ఇద్దరు బాలికల మృతదేహాలను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మృతులిద్దరూ స్నేహితులని, వీరు ఒకే ప్రాంతంలో నివసిస్తున్నారని చెప్పారు. రెండు దుపట్టాలను కట్టి, వాటికి వేలాడుతూ వీరి మృతదేహాలు కనిపించాయన్నారు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడవుతాయని తెలిపారు. మొబైల్ ఫోన్, సిమ్ కార్డు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పోలీసు ఉన్నతాధికారి చెప్పారు. ఈ సంఘటనపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. మహిళల భద్రతను రాజకీయాలకు అతీతంగా చూడవలసిన సమయం ఆసన్నమైందని ఎస్‌పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఎక్స్‌లో తెలిపారు. నిష్పాక్షిక దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్ మహిళలకు శ్మశాన వాటికగా మారిందని రాష్ట్ర కాంగ్రెస్ ఆరోపించింది.

పాపం పండుటాకు

- వృద్ధురాలి పోషణ పట్టించుకోని కుమారుడు
- వీధికుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన రంగవ్వ
- 108 అంబులెన్స్‌లో దుబ్బాక దవాఖానకు తరలింపు

దుబ్బాక, ఆగస్టు 27: పాపం పండుటాకు.. ఒక్కగానొక్క కుమారుడు ఆ వృద్ధురాలి పోషణ మరిచాడు. దీంతో కొడుకుకు భారంగా ఉండలేక దూరంగా ఉంటూ ఒంటరిగా జీవిస్తున్నది. సోమవారం అర్ధరాత్రి ఆ వృద్ధురాలిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని రేపల్లెవాడలో చోటుచేసుకుంది. అయ్యగారి రంగవ్వ (90)కు ఒక్కగానొక్క కొడుకు సత్యనారాయణ ఉన్నాడు. తల్లి ఆలనాపాలన చూసుకోకపోవడంతో 20 ఏండ్లుగా దుబ్బాకలో భిక్షాటన చేసుకుని జీవించింది. ప్రస్తుతం కాళ్లు చచ్చుబడటంతో పదేండ్లుగా రేపల్లెవాడలో ఆశ్రయం పొందుతున్నది. వృద్ధురాలు దీనస్థితిపై చలించిన రేపల్లెవాడ కాలనీవాసులు అక్కడున్న ఖాళీ స్థలంలో గుడిసె ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించారు. రోజుకొకరు చొప్పున భోజనం అందిస్తున్నారు. చలి, వానను తట్టుకుంటూ దుర్భర జీవనం గడుపుతున్నది. సోమవారం అర్ధరాత్రి వీధికుక్కలు గుడిసెలోకి వెళ్లి వృద్ధురాలిపై దాడిచేశాయి. మంగళవారం ఉదయం అటుగా వెళ్తున్న స్థానికులు రంగవ్వ పరిస్థితిని చూశారు. ఈ విషయాన్ని ఆమె కొడుకు సత్యనారాయణకు సమాచారం ఇచ్చారు. అతను పట్టించుకోలేదు. స్థానికులు మీడియాతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. 108 అంబులెన్స్‌లో ఆమెను దుబ్బాక దవాఖానకు తరలించి వైద్యం అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను సిద్దిపేట జిల్లా దవాఖానకు రిఫర్ చేశారు. పోలీసుల సూచనతో కొడుకు సత్యనారాయణ, మనువడు మోహన్ దవాఖానకు వచ్చారు.

గర్ల్‌ఫ్రెండ్ కుటుంబం నుంచి

రక్షణ కోసం..

భారత్‌లోకి ప్రవేశించిన పాక్ యువకుడు

న్యూఢిల్లీ : గర్ల్‌ఫ్రెండ్ కుటుంబం నుంచి తప్పించుకోవడం కోసం ఓ పాకిస్థానీ యువకుడు సరిహద్దు దాటి భారత్‌లోకి ప్రవేశించాడు. బీఎస్ఎఫ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జగ్సీకోలి అదివారం రాజస్థాన్‌లోని బామర్ జిల్లా, జడ్డలోకి ప్రవేశించగా బీఎస్ఎఫ్ అధికారులు ప్రశ్నించారు. తాను అంతర్జాతీయ సరిహద్దుకు 35 కిలోమీటర్ల దూరంలో ఉంటున్నానని, అక్కడికి 8 కి.మీ. దూరంలో ఉంటున్న పాకిస్థానీ అమ్మాయితో అఫైర్ ఉందని, ఆమెను తీసుకెళ్లిపోవడం కోసం వారి ఇంటికి వెళ్తే కుటుంబ సభ్యులు పసిగట్టారు. వారి నుంచి తప్పించుకోవడం భారత్‌లో ప్రవేశించాడు. ఇతనిని స్థానిక పోలీసులకు సోమవారం బీఎస్ఎఫ్ అప్పగించింది.

ఏఐతో రచనలో వేగం

మాట్లాడుతున్న ఎన్ఐఎస్‌జీ మాజీ సీఈవో జేఆర్‌కే రావు

- రిటైర్డ్ ఐఏఎస్ జేఆర్‌కే రావు
- ఏఐతో మాస్టరింగ్ కంటెంట్ క్రియేషన్‌పై శిక్షణ ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీతో రచనాశైలిలో వేగం పెరుగుతుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్మార్ట్ గవర్నెన్స్(ఎన్ఐఎస్‌జీ) మాజీ సీఈవో జేఆర్‌కే రావు చెప్పారు. ఏఐ డాటాను ఉపయోగించే క్రమంలో కచ్చితంగా చెక్‌చేసుకోవాలని సూచించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్(ఎన్ఐఆర్‌డీపీఆర్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో మాస్టరింగ్ కంటెంట్ క్రియేషన్' అంశంపై మూడు రోజుల శిక్షణను మంగళవారం జేఆర్‌కే రావు ప్రారంభించి ప్రసంగించారు. పనిని వేగవంతంగా చేయడానికి ఏఐ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి 40 మంది వరకు హాజరయ్యారు. కార్యక్రమంలో మాతృభూమి ఆన్‌లైన్ కన్సల్టెంట్ సునీల్ ప్రభాకర్, ఎన్ఐఆర్‌డీపీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతీస్ సత్యపాలన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీపీ సాహు, అసిస్టెంట్ ఎడిటర్ కిష్ణరాజ్ కేఎస్, ఇప్రెస్సా ఫౌండర్ అంజలి చంద్రన్ పాల్గొన్నారు.

అరణ్యభవన్ వద్ద నిరసన తెలుపుతున్న పాలమూరు కురుమ సంఘం నాయకులు

గొర్రెల పెంపకందారులపై వేధింపులు ఆపండి

పీసీసీఎఫ్ డోబ్రియల్‌కి పాలమూరు కురుమ సంఘం విజ్ఞప్తి

హైదరాఆద్, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): అటవీ ప్రాంతాల్లో గొర్రెలు, మేకల పెంపకందారులపై అటవీశాఖ అధికారుల వేధింపులను అరికట్టాలని పాలమూరు కురుమ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం అధికారుల తీరును నిరసిస్తూ పాలమూరు కురుమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ అటవీశాఖ ప్రధాన కార్యాలయం(అరణ్యభవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం అటవీ సంరక్షణ ప్రధానాధికారి డోబ్రియాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పాలమూరు జిల్లా పరిధిలో అటవీ సంరక్షణ పేరుతో అధికారులు పశువులు, గొర్రెలు, మేకలను అటవీ ప్రాంతంలోకి అనుమతించడం లేదని వాపోయారు. మేతకోసం తీసుకొస్తున్న గొర్రెలు, మేకలు పెంపకందారులపై కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీసీసీఎఫ్ డోబ్రియల్ మాట్లాడుతూ.. పశువులు, మేకలపై వన్యమృగాలు దాడి చేస్తున్నాయని, పశువులకాపరుల చర్యలతో అడవుల్లో అగ్నిప్రమాదాలు పెరిగాయని, పశుగ్రాసం కోసం చెట్లను నరికి వేస్తున్నారని పేర్కొన్నారు. అటవీ సంరక్షణ చర్యల్లో భాగంగా పశువులు, మేకల పెంపకందారులను అనుమతించడం లేదని వెల్లడించారు. గడ్డి మైదానాల్లో మేపుకోవాలని సూచించారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

నోటిఫికేషన్ 03/2024

PUB/0856

దిగువ తెలిపిన విధంగా SSE కేటగిరీ కొరకు సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వేలో గతి శక్తి యూనిట్ కొరకు నెలవారీ పారితోషికం ప్రాతిపదికన రీ-ఎంగేజ్‌మెంట్ కొరకు రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి:

క్ర.సం.	డిపార్ట్‌మెంట్	కేటగిరి	ఖాళీల సంఖ్య & అవసరమైన రీ-నోటిఫికేషన్
1	ఎలక్ట్రికల్	Jr. స్కేల్ ఆఫీసర్	01
మొత్తం			01

www.scr.indianrailways.gov.in >

About Us>Divisions>Secunderabad>Personnel>Notification and Results

దరఖాస్తులు https://cutt.ly/GSUSCSCR ద్వారా దాఖలు చేయవచ్చును.

దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ: 13-09-2024

ఆన్‌లైన్ దరఖాస్తులు మాత్రమే అనుమతించబడును.

A1105 డివిజనల్ పర్సనల్ ఆఫీసర్, సికింద్రాబాద్.

గోపాల్‌పేట రెడ్లకుంటలో చేపపిల్లలను వదులుతున్న మత్స్యకారులు

చేపపిల్లల పంపిణీపై చేతులెత్తేసిన సర్కారు

సొంత డబ్బులతో కొనుగోలు చేసిన మత్స్యకారులు

గోపాల్‌పేట, ఆగస్టు 27: మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పంపిణీపై కాంగ్రెస్ సర్కారు చేతులెత్తేసింది. కేసీఆర్ సర్కార్ మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలు అందించగా.. ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వనపర్తి జిల్లా గోపాల్‌పేటకు చెందిన 97 మంది మత్స్యకారులు రూ.2,500 చొప్పున రూ.3 లక్షలు జమచేసి 4.60 లక్షల చేపపిల్లలను కొనుగోలు చేశారు. వాటిని మంగళవారం గోపాల్‌పేట శివారులోని పెద్ద చెరువు, కత్వ చెరువు, అమ్మ చెరువు, నీలయ్యకుంట, ఎర్రకుంట, రెడ్ల కుంటల్లో వదిలినట్టు మత్స్యకారుల సంఘం మండలాధ్యక్షుడు బాలరాజు తెలిపారు. బొచ్చలు, రవటలు, బంగారుతీగలు, కొర్రమీను, గడ్డి చేపల వంటి రకాల చేపపిల్లలను కొనుగోలు చేసినట్టు చెప్పారు. మత్స్యకారుల సంఘ సభ్యులు వెంకటయ్య, చంద్రయ్య, రాయుడు, బాలరాజు, మైబూస్, నర్సింహ, వెంకటయ్య, గోపి, శివుడు, బాలయ్య పాల్గొన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

SVC శ్రీలక్ష్మీ & ఇంద్రవాణేంద్ర - కర్మన్‌ఘాట్ 11,15,11.30,2.30,6.15,6.30,9.30PM

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 7.30,11.15,2.30,6.15,10.00
దేవి-ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
తారకరామ - కాచిగూడ 11.00,2.15,6.00,9.15

PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00,8.00,8.00,8.30,11.15,11.45,12.00,3.00,6.15,9.30 లాస్ట్‌షో: 8.00,11.15,2.25,7.50,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.10,9.40,12.40,4.10,7.40,11.10PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.10,9.45,12.40,4.10,7.30,7.40,11.10PM
PVR ఐనాక్స్‌సిటీమాల్ - మూసాపూర్ 9.00,9.10,9.30,12.30,12.40,4.00,4.10,7.30,7.40,11.10,11.10pm
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 8.50,9.00,9.30,9.45,9.55,10.05,12.20,12.30,1.15,3.50,4.00,7.20,7.30,7.40 10.50,11.00,11.10PM
PVR కలేరియా - పంజాగుట్ట 9.00,9.10,9.30,12.30,12.40,4.00,4.10,7.20,7.30,7.40,10.40,11.00,11.10
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ 9.00,9.10,10.05,12.30,12.40,4.00,4.10,7.30,7.40,11.00,11.10PM
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 9.00,9.10,9.30,12.30,12.40,4.00,4.10,7.30,7.40,10.40,11.00,11.10 PM
PVR ప్రిస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.00,9.30,12.30,4.00 7.15,7.30,11.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.00,9.15,12.30,12.45, 4.00,4.15, 7.30,7.45, 11.00,11.15 PM

ATRIUM మాల్ - గచ్చిబౌలి 9.00,9.15,12.30,12.45, 4.00,4.15,7.30,7.45, 11.00,11.15PM
PVR ఎస్ఎల్ ఎ/సి - మల్లాపూర్ 9.00,11.30,12.30,3.00,4.00, 6.30,7.30,10.00,11.00PM
Cineplexx కూకట్‌పల్లి 9.00,9.30,12.20,12.50,3.50 7.20,7.50,10.50,11.20PM
Cineplexx CCPL - మల్కాజ్‌గిరి 9.00,9.30,12.20,12.50,3.50 7.20,7.50,10.50,11.20PM
Cineplexx డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 9.00,9.15,9.30.12.20, 12.35,3.50,4.05,4.20, 7.20,7.50,10.50,1.05,11.20PM
Cineplexx మంత్రామాల్ - అత్తాపూర్ 9.00,9.15,9.30,12.20 12.35,3.50,4.05,4.20,7.20, 7.50,10.50,11.05.11.20PM
Cineplexx సుధ - శాలిబండ 9.00,9.30,12.20,12.50,3.50, 7.20,7.50,10.50,11.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 9.00,9.20,12.30,12.55, 3.50,4.00,4.30,7.20,7.30, 10.30,10.50,11.00PM
INOX జి.